ప్రజాశక్తి
గురువారం 6 జులై 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ద్రాక్షారామలో 'ఖుషి' సందడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఖుషి చిత్రం షూటింగ్ ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతోంది. సినీ నటి సమంత, నటుడు విజయ్ దేవరకొండ ఈ చిత్రలోం జంటగా నటిస్తున్నారు. ఆలయంలో హోమం జరిగే సన్నివేశాన్ని ఇక్కడ చిత్రీకరించారు. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొం దిస్తున్న ఈ చిత్రాన్ని ఎర్నేని నవీన్ రవిశంకర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అబ్దుల్ వహాబ్ అందిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో మురళి శర్మ, సచిన్ కేడేకర్ తదితరులు నటిస్తున్నారు.

చిత్రంలో ఒక సన్నివేశం

అందని 'ఉపాధి' వేతనాలు

- ఇబ్బందులు పడుతున్న వేతనదారులు
- ఐదు వారాలైనా వేతనదారులకు అందని సొమ్ము

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వేతనదారులకు ఐదు వారాలు గడుస్తున్నా నేటికీ వారి వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు.

వివరాల్లోకెళితే మండలంలోని 17 గ్రామాలలో ఉపాధి హామీ చట్టంలో 8,514 జాబ్ కార్డులు ఉండగా 13,796 మంది వేతన దారులు ఉన్నారు. ప్రస్తుత 23-24 సంవత్సరం వేసవి సీజన్లో 897 పనులను గ్రామసభల ద్వారా గుర్తించారు. 6,296 జాబ్ కార్డుల ద్వారా 9,884 వేతన దారులకు పనులు కల్పిస్తున్నారు. వీరిలో దాదాపు 300 మందికి పైగా పనులు చేసిన వేతనదారులకు ఐదు వారాల నుంచి వీరి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు వేతనాలు జమ కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం ఉండడం లేదు. నార్కెడిమిల్లి గ్రామానికి చెందిన వేతనదారుడు బి.సూర్యనారాయణ 8 వారాల నుండి ఉపాధి పనులు చేస్తున్నాడు. నేటికీ అతనికి వేతనాలు పడకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. గ్రామ సచివాలయానికి వెళితే మీ బ్యాంక్ ఖాతాకు(ఎన్‌పిసిఐ) నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఇండియా లింక్ అవ్వలేదు అందుకే మీ బ్యాంక్ ఖాతాకు వేతనాలు పడడం లేదంటూ మీసేవకు వెళ్లి లింకు చేయించుకోండి అని అధికారులు చెబుతున్నారు.

పిల్లి దేవి ఐదు వారాల పాటు ఉపాధి పనికి వెళ్లినా నేటికీ ఒక రూపాయి కూడా అకౌంట్లో పడకపోవడంతో ఎన్నిసార్లు ఉపాధి కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదు. ఇదే తరహాలో మండలంలోని 300 మంది పైగానే వేతనదారులకు ఐదు వారాలు పైబడి డబ్బులు బ్యాంక్ ఖాతాలకు పడకపోవడంతో పస్తులు ఉంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ సిబ్బంది మాత్రం ప్రతిరోజు పనులు సంబంధించిన మస్తర్లను ఎం బుక్కు నందు నమోదు చేసి కంప్యూటర్ ద్వారా ఆన్లైన్ నిక్షిప్తం చేస్తున్నారు అని చెబుతున్నారు. ఒక్కొక్క వేతనదారునికి వారానికి రూ.13 వందల నుంచి రూ.14 వందల వరకు వేతనం రావాల్సి ఉండగా ఐదు వారాలకు రూ.6 వేల పై బడే వేతనాలు రావాల్సి ఉంది. కానీ నేటికి ఒక్క రూపాయి కూడా బ్యాంక్ ఖాతాలో పడకపోవడంతో బ్యాంకుల చుట్టూ ఉపాధి కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఏ ఒక్కరు కూడా పొంతనలేని సమాధానం చెబుతున్నారు.

పంట కాలువలో పూడికతీత పనులు చేస్తున్న వేతన దారులు (ఫైల్ ఫోటో)

సమస్య పరిష్కారం కావట్లేదు

ఏడు వారాల నుంచి ఉపాధి పనులు చేస్తున్నాను. నేటికీ బ్యాంకు ఖాతాలో డబ్బులు పడలేదు. గ్రామ సచివాలయానికి వెళితే మీ బ్యాంకు ఖాతాకు లింకు చేయించుకోవాలి మీ సేవకు వెళ్లండి అని చెప్పారు. రావుల పాలెం మీ సేవకి వెళితే ఇక్కడ అవ్వదు బ్యాంకు వెళ్లండని చెబుతున్నారు. ఎక్కడికి వెళ్లినా మా సమస్యకు పరిష్కారం కావట్లేదు. ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా మలి వయసులో ఉపాధి పనులకు వెళ్తున్నాను.

-బి.సత్యనారాయణ,వేతన దారుడు, నార్కెడిమిల్లి

విద్యుత్ షాక్‌తో కార్మికుని మృతి

కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి డిమాండ్

ప్రజాశక్తి-కాట్రేనికోన

పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని జైభీమ్ నగర్ కాలనీలో బుధవారం కార్మికుడు నల్లం రామకృష్ణ(38) భవననిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కారణంగా అకాలమరణం పొందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు నల్లం రామకృష్ణ జీవనోపాధి నిమిత్తం తాపీపని చేసుకుంటూ కందికుప్ప గ్రామంలో భార్య, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. బుధవారం రోజు వారి పనుల నిమిత్తం పల్లంకుర్రు జైభీమ్ నగర్ కాలనీలో ఒక ఇంటివద్ద తాపీ పని చేస్తుండగా ఇంటికి అమర్చిన విద్యుత్ వైర్లు తగిలి మరణించినట్టు తెలిపారు.

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

విద్యుత్ ప్రమాదంలో చనిపోయిన భవన నిర్మాణ కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని యూనియన్ అధ్యక్షులు గాంజా సత్తిబాబు, కార్యదర్శి విపర్తి మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామపంచాయతీ పెదపేట, జైబీమ్ నగర్ లో బడుగు శ్రీనివాస్ ఇల్లు నిర్మాణం చేస్తుండగా విద్యుత్ షాక్ గురై కార్మికుడు నల్లం రామకృష్ణ అక్కడికక్కడే చనిపోయాడు. రామకృష్ణ కుటుంబం రోడ్డును పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు నిర్మించుకునే యాజమాన్యం జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు నిర్మాణ సమయంలో దగ్గరలో ఉన్న తీగలకు ప్లాస్టిక్ పైప్స్ వేసి ఉండాలని అందుకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ సంఘటన జరిగేది కాదన్నారు. రామకృష్ణ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదు కోవాలని, రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఉద్యోగం ఇవ్వా లని డిమాండ్ చేశారు. రామకృష్ణ మృతదేహం వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి వెంకటేశ్వరరావు, నందీశ్వరరావు, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, రెడ్డి కృష్ణ, తదితరులు ఉన్నారు.

రామకృష్ణ మృతదేహం వద్ద కార్మికుల నిరసన

కోటిపల్లిలో రోడ్డు ప్రమాదం

అపస్మారక స్థితిలో యువకుడు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కోటిపల్లి వద్ద బుధవారం ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్ నాతి రవి అనే యువకుడిని ఢీ కొట్టింది. వంతెన పక్కన ఉన్న యువకుడు కాలుపై లారీ ఎక్కడంతో అతను వంతెన పైనుండి కాలువలోకి పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయం అయింది అపస్మార్క స్థితిలో ఉన్న యువకుడ్ని కాకినాడ ఆసుపత్రికి తరలించారు. నిత్యం అతివేగంగా వెళుతున్న లారీలు పలు ప్రమాదాలకు కారణం అవు తున్నాయి. అంటూ కోటిపల్లి గ్రామస్తులు బుధవారం రాత్రి ఆందోళన కార్యక్రమం చేపట్టారు వారంతా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో కోటిపల్లి మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

కోటిపల్లి మెయిన్ రోడ్ లో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఆకుమడులు ఎండుతున్నాయని రైతుల ధర్నా

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో సుమారు 5వేల ఎకరాల ఆయకట్టు విద్యుత్ అంతరాయంతో ఆకుమడులు ఎండిపోతున్నాయని రైతులు సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న 9 గంటల విద్యుత్ ను అధికారులు సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడురోజులుగా కరెంట్ లేకపోవడం, పూడికతీత చేపట్టక పోవడంతో కాలువల ద్వారా నీరు అందక పోవడం, వర్షాలు కురవకపోవడంతో ఆకుమడులు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు చెబుతున్నారు. వ్యవసాయానికి కేటాయించాల్సిన విద్యుత్ ను పరిశ్రమలకు మళ్లిస్తున్నారని రైతులు ఆరోపించారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారి జి.తిరుమల రావును వివరణ కోరగా గత మూడురోజుల క్రితం ఈదురు గాలులకు విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను అందజేస్తామన్నారు.


విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపడుతున్న రైతులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి అమలాపురం రూరల్

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. బండారులంక సచివాలయం-1 పరిధిలోని నారాయణరావుపేట, దంగేటివారిపాలెం, మర్రిపుంతలో సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి , సొసైటీ అధ్యక్షుడు దంగేటి బుల్లబ్బులు, ఎంపిటిసి సభ్యురాలు గుత్తుల జానకిలక్ష్మి, కాలెపు శ్రీనివాసరావు, అంకం హిమభారతి, చొల్లంగి సుబ్బరామ్, పందిరి శ్రీహరి, సరెళ్ళ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పినిపే విశ్వరూప్

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ శ్రీధర్

మండపేట రూరల్ సిఐగా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మండపేట

మండపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.శ్రీధర్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కషి చేస్తానన్నారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ను ప్రభుత్వం విఆర్‌కు పంపించింది.

గృహసారథి సూరిబాబుకు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీ గృహసారథి మందపల్లి సూరిబాబును మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పేరూరి మాధవి, గనిపే భూషణం, గహ సారథి మోర్తా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



'రంగరాజుకోడు'లో పూడికతీత పనులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ముంపునీటి సమస్యను పరిష్కరించేందుకు సిఎస్ఆర్ నిధులు రూ.94 లక్షలు తో రంగరాజుకోడు(మీడియం)లో 6.2 కి.మీ.మేర పూడికతీత పనులకు బుధవారం ప్రారంభించారు. కూనవరం మేజర్ డ్రెయిన్ వరకు రంగరాజుకోడు లో 6.2 కి.మీ.మేర మేటలు వేయడంతో ఏటా తొలకరి పంటలో వరి చేలల్లోని ముంపు నీరు దిగక మండలంలో రంగరాజుకోడుపై ఆధారపడ్డ సుమారు 850 ఎకరాల్లోని పంటను రైతులు నష్టపోతున్నారు.ఏటా రైతులు ఎదుర్కొంటున్న ముంపునీటి సమస్య ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ల దష్టికి రైతులు తీసుకువెళ్లగా వారు స్పందించి పూడికతీత పనులకు నిధులు మంజూరు చేశారు. రంగరాజుకోడు లో పూడిక తొలగించడం ద్వారా మండలంలోని రైతులే కాకుండా సుమారు 5 మండలాల్లోని వేలాది ఎకరాలలో రైతుల ఎదుర్కొంటున్న ముంపు నీటి సమస్య పరిష్కరించినట్లు అవుతుందని రైతులు అన్నారు. రైతుల ముంపు సమస్య పరిష్కారానికి నిధుల మంజూరు చేసిన మంత్రి విశ్వరూప్,కలెక్టర్ హిమాన్షు శుక్లాకు రైతులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నంగవరం సర్పంచ్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సన్నవిల్లి సర్పంచ్ చిక్కం పెదబాబు, సొసైటీల అధ్యక్షులు శిరంగు సత్తిరాజు, మారిశెట్టి పుండరీకాక్షుడు, రైతు నాయకులు యాళ్ళ లక్ష్మీనారాయణ, జంపన బాపిరాజు, రాయపురెడ్డి నాగు, సలాది రాముడు,గుర్లింక తమ్మేశ్వరరావు,లంక సత్యనారాయణ, శీలం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న రైతులు

నేడు పెంపుడు జంతువులకు ఉచిత టీకాలు

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జులై 6న మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పశువైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు ఉచితంగా ర్యాబిస్ టీకాలు వేస్తామని పశుసంవర్ధక శాఖ ఎడి ఎల్.అనిత బుధవారం తెలిపారు. ఇప్పటికే టీకాలు ప్రతి గ్రామానికి చేరుకున్నాయన్నారు. మీరు నివాసాల్లో పెంచే వాటికి జూనోసిస్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1885 జూలై 6న లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త పిచ్చికుక్క కరిచిన ఓ బాలుడికి మొదటిసారిగా వ్యాధి నిరోధక టీకా ఇచ్చారన్నారు. మొదటి ప్రయత్నంలోనే విజయవంతం కావడంతో అప్పటినుంచి జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.

ఆరోగ్య కేంద్రాలపై డిఎం హెచ్ఒ సమీక్ష

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం డివిజన్ పరిధిలోగల గల 2 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మండపేట పట్టణంలో గల 2, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును జిల్లా డి ఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఎం. దుర్గారావు దొర బుధవారం సమీక్షించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రామ్‌లో మెడికల్ ఆఫీసర్లు అంగనవాడి స్కూల్ సందర్శించి చిన్నారుల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలన్నారు. 14 రకాల టెస్టులను అందుబాటులో ఉంచుకుని సర్వీసెస్ అందించాలని సూచించారు. జాతీయఆరోగ్యకార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి లక్ష్యాలను చేరుకోటంలో తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎఎన్ఎంలు రామచంద్రపురం డివిజన్ సూపర్‌వైజర్ కె.గోవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.**కపిలేశ్వరపురం** మండలంలోని వాకతిప్ప పిహెచ్‌సిని డిఎం హెచ్ఒ దుర్గారావు దొర బుధవారం తనిఖీ చేశారు. ఆయన నేషనల్ ప్రోగ్రామ్స్, డెలివరీలు, లెప్రసి క్యాంపులపైన, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులు, మందులు స్టాక్, తదితర రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి .చంద్రమౌళి డాక్టర్ సిహెచ్ రాకేష్ కృష్ణ చౌదరి, హెల్త్ సూపర్‌వైజర్, ఫార్మాసిట్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బయోమెట్రిక్ సకాలంలో పూర్తిచేయాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

విద్యాకానుక అందజేసిన విద్యార్థులకు బయోమెట్రిక్ సకాలం పూర్తి పూర్తి చేయాలని జిల్లా సిఎంఒ(సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్) బివి.సుబ్రహ్మణ్యం అన్నారు. మాచర జెడ్‌పి హైస్కూల్‌ను ఆయన బుధవారం విజిట్ చేశారు. ఆయన పాఠశాలలో జగనన్న విద్యాకానుక, నాడు-నేడు మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఎంఇఒ కె.తాతారావు ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం ఏర్పాటు చేశారు. జివికె సంబంధించిన పాఠశాల అకడమిక్ విషయాలు పై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.రామలక్ష్మి అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఎంఒ సుబ్రహ్మణ్యం

బాధితురాలికి 'ఎ1' సేవాసమితి సాయం

ప్రజాశక్తి-రాజోలు

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి ఎ-1 సేవా సమితి బుధవారం ఆర్థిక సాయం అందజేసింది. మండలంలోని బి.సావరం గ్రామంలో గర్భసంచిలో కంతులు రావడంతో ఆపరేషన్ చేసి తొలగించినా తిరిగి కంతులు రావడంతో వైద్య పరీక్షల్లో క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన కడియం హేమ కు చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో స్థానిక నాయకులు జగడం సత్యనారాయణ అభ్యర్థన మేరకు ఎ-1 సేవా సమితి వ్యవస్థాపకులు చెల్లుబోయిన శ్రీనివాస్, బొంతు రాజు గ్రూపు సభ్యులు సహకారంతో రూ. 30వేలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజోలు తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొమ్మేటి ఉమామహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కడియం పూర్ణచంద్రరావు, కడలి నాగేశ్వరరావు, జగడం సత్యనారాయణ, కడలి నాగరాజు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

బి.సావరంలో సాయం అందజేస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం ఎ.వేమవరం లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన 5 కుటుంబాలకు బుధవారం జనసేన పార్టీ నాయకులు రూ.25 వేలు ఆర్థిక సాయం చేశారు. సదరు నగదును జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్ శేఖర్, లింగోలు పండు, నల్ల శ్రీధర్ లు సమకూర్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జనసేన నాయకులు రావూరి భాస్కరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యాళ్ల సతీష్, కౌన్సిలర్ పడాల శ్రీదేవి నానాజీ, వాకపల్లి వెంకటేశ్వరరావు, డిఎంఆర్ భవాని, తిక్క సరస్వతి, గంధం శ్రీను, పాలూరి నారాయణస్వామి, లింగోలు వెంకీ, నిమ్మకాయల రాజేష్, రంకిరెడ్డి కృష్ణ, డిఎస్ఎన్. కుమార్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

సాయంఅందజేస్తున్న 'జనసేన'నాయకులు

ప్రజలతోమాట్లాడుతున్నకొత్తపేట ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

పేదల సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-ఆలమూరు

సిఎం జగన్ పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. చింతలూరులో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులతో కలసి గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వ పరంగా అందుతున్న అభివద్ధి పథకాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా మహిళల ఆర్థిక పురోభివద్ధి సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, మరో మండల కన్వీనర్ నామాల శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్లు నెక్కంటి బుజ్జి, మోటుపల్లి వెంకన్న, గ్రామ సర్పంచ్ మార్గాని కరుణ ఏసు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** బుధవారం సవరప్పాలెం గ్రామంలో నిర్వహించిన గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు బొంతు గోవింద శెట్టి, డెల్టా ఛైర్మన్ కుడుపూడి బాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు,సవరపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల సేవా భావంతో మెలగాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఆసుపత్రి వచ్చే రోగుల పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది సేవా భావంతో మెలగాలని మండపేట నియోజకవర్గ ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన కొన్ని ప్రపోజల్స్ హెచ్‌డిఎస్ ఫండ్ రూ.5 లక్షల నుంచి కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపారు. ఆసుపత్రిలో పనిచేసే వైద్యులను, సిబ్బందిని, వారి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పి.గోపి రామ్, సాక శ్రీనివాస్, పువ్వల చిట్టి బాబు, బలవరెడ్డి సత్తిబాబు, అల్లూరి రామకృష్ణ చౌదరి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'లో అర్హులకు ధ్రువపత్రాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్షలో భాగంగా అర్హులందరికీ 13 రకాల ధ్రువపత్రాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రామచంద్రపురం ప్రజలకు అవసరమైన అన్ని సర్టిఫికెట్లు నేరుగా ఇంటికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం జగనన్న సురక్ష అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన బుధవారం కె.గంగవరం మండలంలోని శివల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలోనూ, రామచంద్రపురం పట్టణంలోని 3వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. సుమారు 13 రకాల సర్టిఫికెట్లను ఏ విధమైన ఖర్చు లేకుండా నేరుగా ఇంటికి అందించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, గ్రామ సర్పంచ్ అనసూయ సాయిబాబు, మండల పరిషత్ అధ్యక్షులు పంపండి నాగమణి, వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్, ఇళ్ల సూర్యనారాయణ, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు బత్తుల అప్పారావు, వైసిపి నాయకులు పంపన సుబ్బారావు, తహశీల్దార్ వైద్యనాథశర్మ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** అర్హులందరికీ మేలు జరిగే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సేవలు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం కేశవరం గ్రామంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఆయన తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావుతో కలిసి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ఎ.కష్ణారావు, మండల పరిపాలన అధికారి విఎన్.ప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** తాడిపూడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జెడ్‌పిటిసి సభ్యుడు బోణం సాయిబాబా, ఎంపిడిఒ నాతి బుజ్జి, గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకట సుబ్బలక్ష్మి 953 ధ్రువ పత్రాలను, గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమములో కనుమూరి శ్రీనివాస రాజు, ఎంపిటిసి సభ్యురాల కేతా వరలక్ష్మి, ముదునూరి గణపతి రాజు, ఎపిఒ విజయ భారతి, ఎపియం బి.అప్పలకొండ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.కుమారి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్టు మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పాలగుమ్మి, బండారులంక గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, సర్పంచ్‌లు పెనుమాల సునీత, కుడుపూడి రామలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు పాలగుమ్మి విజయ, సొసైటీ అధ్యక్షుడు దంగేటి బుల్లబ్బులు, చొల్లంగి సుబ్బరామ్, ఇఒపిఆర్‌డి జి.మల్లికార్జునరావు, కార్యదర్శిలు బి.అనంత సుబ్బలక్ష్మి, చేగొండి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** గంటి గ్రామం సచివాలయం నందు జగనన్న సురక్ష క్యాంప్ బుధవారం నిర్వహించారు. సర్పంచ్ సాగి బంగార్రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, కొత్తపేట జెసిఎస్ మండల కన్వీనర్ మార్గాన గంగాధర్, ఆముడ ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, జిల్లా పీడీ డిఆర్‌డిఎశివ డాక్టర్.శివశంకర వరప్రసాద్, ఎంపిటిసి సభ్యులు ముళ్ళ జనార్ధన, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ భూపతి రాజు, సొసైటీ ఛైర్మన్ మట్టపర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

శివల బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

నేరాలు ఘోరాలు

పిడిఎఫ్ బియ్యం పట్టుకున్న అధికారులు

అంగరలో రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం, యు.కొత్తపల్లి

అంగరలో బుధవారం విజిలెన్స్ అధికారులు అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఒక వ్యాన్‌లో 63 బస్తాలలో సుమారు 3.150 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. బియ్యాన్ని సీజ్ చేసి 6-ఎ కేసు నమోదు చేశారు. వ్యాన్ డ్రైవరు మచ్చ రాముడు, బోలెరో ఓనర్ కేశన శ్రీనివాస్, రేషన్ బియ్యం అమ్మిన సత్యనారాయణ, వీరబాబు, రాంబాబు, నాగిరెడ్డి, రేషన్ బియ్యం ఎగుమతి, దిగుమతి చేస్తున్న కూలీలు గంధం సురేష్, చంటి, గొలుగూరి వీరబాబు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు కోసం అంగర పోలీసు స్టేషన్‌కు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఇన్‌ఛార్జి రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్, డిఎస్‌పి ముత్యాలు నాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్ పాల్గొన్నారు.

యు.కొత్తపల్లిలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ చేసి ఉన్న బియ్యాన్ని విజిలెన్స్, పౌర సరఫరా శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి పట్టుకున్నారు పౌరసరఫరాల డిటి తహశీల్దారు మమత తెలిపిన వివరాల ప్రకారం గోర్స గ్రామంలో అడపా గురయ్య అక్రమంగా పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచారు. ఆయన వద్ద 3000 కేజీలు బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

చోరీ కేసుల్లో ముగ్గురికి జైలు

ప్రజాశక్తి - ఆలమూరు

వివిధ దొంగతనాలకు పాల్పడిన కేసుల్లో ముగ్గురికి జరిమానా, జైలు శిక్ష విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డాక్టర్ కె.దీప దైవ కప తీర్పు ఇచ్చారని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం భీమవరం మండలంలోని పెద్దమీరం గ్రామానికి చెందిన తోటకూర రామకృష్ణ రాజు, నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన సద్దుల కుమార్ రాజు అలియాస్ కుమార్, కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా తక్కలిలోని ఎల్టి నెంబర్ వన్‌కు చెందిన విజయ్ తావూరు పవర్‌ను పలు చోరీ కేసుల్లో అరెస్టు చేసినట్టు తెలిపారు. నేరాలు రుజువు కావడంతో వారికి ఒక్కొక్క కేసులో ఒక్కొక్కరికీ రెండేళ్ల జైలు, రూ.2000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి -కరప

ఉప్పలంకలో ఒక ఇంటి వద్ద స్లాబ్ పని చేస్తుండగా విద్యుదాతంతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కరప పోలీసులు తెలిపిన వివరాల మేరకు. కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామానికి చెందిన మేరినీడి మణికంఠ (24) ఉప్పలంకలో స్లాబ్ పనికి వెళ్ళాడు. అక్కడ పని చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ అవడంతో మణికంఠ కుప్పకూలిపోయాడు అపస్మారక స్థితిలో ఉన్న అతడిని చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తల్లి మేరినీడి పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరప పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా.. తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి గ్రామంలో జాతీయ రహదారి 216పై లోడుతో వెళుతున్న ఆటో అదుపు తప్పి ఫుట్ పాత్ పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. బుధవారం కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డు బురదగా మారి అదుపుతప్పడం వల్ల ఆటో బోల్తా పడింది. ఆ సమయంలో ఫుట్ పాత్‌పై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని హైవే పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పాతకోట మెయిన్ రోడ్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐ.పోలవరం మండలం కేసినకుర్రుకు చెందిన పిఠాపురం సరోజిని (59) తన మనవడి బండిపై ధవళేశ్వరం వెళుతుండగా పాతకోట ఏటిగట్టు రోడ్డుపై ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్ ఢీ కొట్టింది. దీంతో సరోజిని అక్కడికక్కడే మృతి చెందింది.

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జి.వేమవరం జామకాయల తూము వద్ద జాతీయ రహదారి 216 పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, హైవే పోలీస్ అధికారులు తెలిపిన వివరాలివి. కాకినాడ వైపు బైకుపై వెళత్తున్న యువకులు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఐషర్ వ్యాన్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న ఐ.పోలవరం మండలం భైరవపాలెంకు చెందిన మల్లాడి మోహన్ కాలు విరిగింది. అదే గ్రామానికి చెందిన పెమ్మాడి సతీష్‌కు గాయాలయ్యాయి. హైవే మొబైల్ వెహికల్ సిబ్బంది 108కి కాల్ చేసి క్షతగాత్రులను ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

అద్దె చెల్లించని షాపుల సీజ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్‌లో అధిక మొత్తంలో అద్దె బకాయి ఉన్న 5 షాపులని సీజ్ చేసినట్టు కమిషనర్ రవిరాల మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థకు ప్రతి ఒక్కరూ సహకరిస్తే ఇటువంటి చర్యలు ఉండవని కమిషనర్ పేర్కొన్నారు. సీజ్ చేసిన షాపుల సమయం గడువు జూన్ 30తో ముగిసినందున సంబంధిత అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ ఇనస్పెక్టర్లు గాంధీనగర్ మార్కెట్లులో 3 షాపులను, ఆనంద భారతి కాంప్లెక్సులోని కొన్ని షాపులు, మార్కెట్ ట్యాంకు ఏరియాలోని రెండు షాపులను సీజ్ చేసినట్టు తెలిపారు.

పాలన చేతకాక పేదలను దోచుకుంటున్నారు

యండమూరులో పర్యటిస్తున్న అనంతలక్ష్మి సత్తిబాబు

ప్రజాశక్తి -కరప

సజావుగా పాలన సాగించడం చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను దోచుకుంటున్నారని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి విమర్శించారు. యండమూరు గ్రామంలో బుధవారం 'వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి' 7వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి మొదటి విడతలో మేనిఫెస్టో కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేస్తూ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే 'భవిష్యత్తు గ్యారెంటీ' అని అన్నారు. పూర్ టు రిచ్ అనే పథకం ద్వారా పేదలందరినీ ఆర్థికంగా అభివద్ధి చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని, అందుకే టిడిపి హయాంలో ధరలు పెరగకుండా ఆర్‌టిసి ఛార్జీలను పెంచకుండా పేదలపై ఎటువంటి భారం లేకుండా పాలన చేశారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఇచ్చిన దాని కంటే వైసిపి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెత్తపన్ను, కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటిపన్ను, గ్యాసు, డీజిల్, నిత్యావసరాల ధరలను పెంచి ప్రజలను వేధింపులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. పాత పథకాలకు పేర్లు మార్చి హడావుడి చేస్తున్నారు తప్ప కొత్తగా చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి మాజీ కో ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్ గౌడ్, పలివెల జానకిరామయ్య, వనుం విష్ణుమూర్తి, పలివెల సుబ్రహ్మణ్యం, పితాని సింహాద్రి, పలివెల పెంటయ్య, పలివెల దుర్గారావు, పిల్లి శ్రీను, పలివెల శ్రీరామ చంద్ర, యాసలపు కన్నబాబు, బొజ్జ భవాని సాంబశివరావు, పంపన కన్నారావు గొల్లపల్లి బుజ్జి వెలుగుల లచ్చారావు, మద్దూరి స్వామి, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, యలమంచిలి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపిని గెలిపించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపిని గెలిపించాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు స్వగృహం వద్ద ప్రారంభమైన బస్సు యాత్ర సందర్భంగా ఆయన ప్రసంగించారు. వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. అనంతరం మరిడమ్మ ఆలయంలో పూజలు చేసి స్థానిక కొత్తపేట సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్రను పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో కొనసాగించారు. గుడివాడ, సిడివాడ, కాండ్రకోట, మర్లావ, తిరుపతి, చంద్రమాంపల్లి, దివిలి, పులిమేరు, గోరింట, వడ్లమూరు, జి.రాగంపేట మీదుగా సామర్లకోట వైపు కొనసాగింది. ఈ యాత్రలో కొత్తిం వెంకట శ్రీనివాసరావు(కోటి), ఎలిశెట్టి నాని, కందుల విశ్వేశ్వరరావు, నూనె రామారావు, మొయిళ్ల కృష్ణమూర్తి, రంది సత్యనారాయణ, తూతిక రాజు పాల్గొన్నారు.

క్రైస్తవ, మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి-ఏలేశ్వరం

క్రైస్తవ మైనారిటీలకు వైఎస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కె.జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఏలేశ్వరంలో జరిగిన ఎపి ఇండిపెండెంట్ పాస్టర్ అండ్ బిషప్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం ఏలేశ్వరం మండల కమిటీ అధ్యక్షునిగా రమేష్ ఉపాధ్యక్షునిగా ఎబివి ప్రసాద్, కార్యదర్శిగా బోను కౌల్ పాల్, కోశాధికారిగా కె.సంపత్ రావు, సహాయ కార్యదర్శిగా గంట విలియమ్స్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అడపా నాగమోహన్, ఒంగోలు ప్రకాశం పల్నాడు జిల్లాల అధ్యక్షులు పట్టెం మనోహర్, కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.పాల్ ప్రసాద్, సిహెచ్ ఇసాక్, కుంపట్ల ప్రసాద్, సామ్యేలు పాల్గొన్నారు.

కౌలు రైతుల కుటుంబానికి అండగా ఉంటాం

కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవల పంచాయతీ ఐబిసి కాలనీకి చెందిన కౌలు రైతు బావిశెట్టి శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. అప్పుల బాధ తాళలేక మరణించిన కౌలు రైతు కుటుంబ పరిస్థితిని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కౌలు రైతు సతీమణి గంగాభవాని, కుమారులను ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దారు పోతురాజుతో ఆమె మాట్లాడారు. కొన్నేళ్లుగా భావిశెట్టి శ్రీనివాసరావు కౌలు వ్యవసాయం చేస్తున్నాడని, వ్యవసాయంలో నష్టాలు రావడం వల్ల అప్పుల పాలయ్యాడని, దీనివల్ల కుటుంబ కలహాలు ఏర్పడ్డాయని, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపినట్లు ఆమె అన్నారు. కుటుంబ యజమాని చనిపోవడం వల్ల ఆ కుటుంబం దిక్కులేని వారయ్యారన్నారు. పూర్తిస్థాయిలో లోతుగా విచారణ చేసి అతని కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా అధికారులను కోరారు. ఆమె వెంట వైకాపా తాళ్లరేవు మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానికులు పార్థసారధి తదితరులు ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 26వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం పర్యటించారు. వార్డులోని పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్,వైస్ చైర్ పర్సన్ పిల్లి గణేశ్వరరావు,టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, పట్టణ జె.సి.ఎస్.కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సిఎం జగన్ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేశారనికొత్తపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని పెనికేరు-2 కలవచర్ల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21లక్షలతో నిర్మించిన ఆర్‌బికె భవనాలను బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైసిపి నేతలు కుడిపూడి లోవ, రావాడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

విలు విద్యపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కలవచర్లలో మదర్ థెరిసా స్పోర్ట్స్‌అండ్‌సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ అధ్యక్షులు తాతపూడి అబ్బులు ఏర్పాటు చేసిన విలువిద్య శిక్షణను బుధవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సిహెచ్‌సిలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల సేవ భావంతో మెలగాలని అన్నారు. సమావేశంలో ఆసుపత్రి పర్యవేక్షకులు ఆర్.రాధారాణి, కమిటీ సభ్యులు యరమాటి వెంకటరాజు, కొల్లి వరలక్ష్మి, వాకతిప్ప ప్లీడరు, పాలచర్ల శిరీష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో నటుడు సుమన్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సినీ నటుడు సుమన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. నటుడు సుమన్‌కు ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఇఒ సత్యనారాయణ రాజు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ చరిత్ర గురించి ఆయనకు తెలియజేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

మండపేట రాయవరం మండలాల్లోని మారేడుబాక, మాచవరం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన మాకాల చంద్రమ్మ, గుణ్ణం సూర్యనారాయణమ్మ కుటుంబాలను ఎంఎల్‌సి వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో రాయుడు గంగరాజు, వల్లు పాండురంగ, వాశంశెట్టి శ్రీను, వాశంశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావు కుటుంబానికి కన్నబాబు పరామర్శ

ప్రజాశక్తి- కరప

మండలం పెద్ద కొత్తూరులో ఇటీవల అనారోగ్యంతో వైసిపి సీనియర్ నాయకుడు అడపా వెంకటరావు మతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే కన్నబాబు పరామర్శించారు. బుధవారం మృతుని కుటుంబాన్ని కన్నబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మతిని కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చింత ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ చింత నాగలక్ష్మి బుజ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు రేబిస్ వ్యాక్సిన్ పంపిణీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల పశు వైద్యశాల ఆవరణలో జూనోసిస్ డే సందర్భంగా యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్లు పంపిణీ పశువైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్‌ష క్లబ్ శ్రీ భీమేశ్వర జిల్లా చైర్మన్ చిత్తూలోరి వీర్రాజు, ప్రథమ వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర్ కుమార్ తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖ, సామర్లకోట శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏటా జూనోసిస్ డే రోజున నిర్వహించే పశు వైద్య శిబిరాన్ని, ఈ ఏడాది గురువారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి లయన్స్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ లింగమల్లు కష్ణమూర్తి, ప్రథమ వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్, రీజియన్ చైర్మన్ చిత్తూరు శ్రీదేవి, జోన్ చైర్మన్ గణేష్ ప్రసాద్, పలువురు వైద్యాధికారులు పాల్గొంటున్నట్టు చెప్పారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ అర్బన్‌లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమానికి గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కాకినాడ అర్బన్ 2వ డివిజన్, కొండేలుపేటలో రూ.30.0 లక్షల ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన కాకినాడ అర్బన్, 2వ డివిజన్, బొందగుంటలో రూ.97.0 లక్షల ప్రభుత్వ నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు కల్వర్టులు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు ఆయన తెలిపారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతరకు ఆదివారం, గురువారం అధిక సంఖ్యలో యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చేపట్టిన సౌకర్యాలను ఎస్ఐ వి.సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ పరిసర ప్రాంతాలలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వేగవంతంగా అమ్మవారిని దర్శించుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రైతుల పంట ఉత్పత్తులను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు నిర్మించిన ఆంగ్లియన్ కోల్డ్ స్టోరేజ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి ఎన్ మల్లికార్జునరావు అన్నారు. స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలో ఉన్న ఆంగ్లియన్ కోల్డ్ స్టోరేజ్‌లో బుధవారం రైతులు, వర్తకులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కోల్డ్ స్టోరేజ్‌లో 3 అంతస్తులతో 12 కోల్డ్ ఛాంబర్స్ ఉన్నాయన్నారు. 5350 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఈ స్టోరేజీలో ప్రస్తుతం మామిడి తాండ్ర, చింతపండు, జీడిపప్పు, పప్పు దినుసులు, ఎండుమిర్చి ఉత్పత్తులు ఉన్నాయన్నారు. ఉత్పత్తులకు తగినట్టుగా ఏ ఛాంబర్‌కు ఆ ఛాంబర్‌లో ఉష్ణోగ్రతను నియంత్రించవచ్చన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వారి ఉత్పత్తులను ఈ స్టోరేజీలో నిల్వ చేసినప్పుడు రుణ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు.

యానాం వార్తలు

ఆర్ఎఓతో మాట్లాడుతున్న గోపాల్ నగర్ వాసులు

రిసోర్స్ రికవరీ పార్క్ పెట్టొద్దని వినతి

ప్రజాశక్తి - యానాం

మెట్టకూరు గోపాల్ నగర్ సబ్ స్టేషన్ వద్ద డంపింగ్ యార్డ్‌కు సంబంధించి రిసోర్స్ రికవరీ పార్క్ పెట్టొద్దంటూ పరిపాలనాధికారి కార్యాలయంలో ఆర్ఎఒ మునిస్వామికి గోపాల్ నగర్ వాసులు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అధికారులు కావాలనే తమ గ్రామంలో డంపింగ్ యార్డ్ పెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గోపాల్ నగర్, చుట్టుప్రక్కల ప్రాంతాలకు ఉన్న పేరుని అధికారులు చెడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రంగస్వామి, గవర్నర్ తమిళిసై, చీఫ్ సెక్రటరీ రాజీవ్ వర్మకు వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వం దీనిని వెనక్కి తీసుకోకపోతే తీవ్రస్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రిసోర్స్ రికవరీ పార్క్ అక్కడ పెడితే నవోదయ విద్యాలయ, స్కూల్స్, పవర్ గ్రిడ్ ప్రాంతాలు సర్వనాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర కార్తీక్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో 10న జాబ్ మేళా

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 10వ తేదీ సోమవారం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చింతపల్లి కష్ణ సుధాకర్ బుధవారం తెలిపారు. ఈ మేరకు అర్హత కలిగిన ఐటిఐ, పాలిటెక్నిక్, బి.టెక్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9849010936 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

అసిస్టెంట్ పోస్ట్‌ల రాత పరీక్ష వాయిదా

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరివ్యాప్తంగా 625 అసిస్టెంట్ పోస్టులకు ఈ నెల 16న నిర్వహించాల్సిన రాత పరీక్ష ఆగస్టు 6కి (ఆదివారం) వాయిదా పడింది. ఈ మేరకు పుదుచ్చేరి ప్రభుత్వ అండర్ సెక్రెటరీ వి.జయశంకర్ ప్రకటన విడుదల చేశారు. త్వరలో హాల్ టికెట్లు పంపిస్తామని తెలిపారు.

బాల్య వివాహాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

బాల్య వివాహాలు జరగకుండా గ్రామాల్లో పట్టణాల్లో అవగాహన కల్పించడం ద్వారా కృషి చేయాలని వేట్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.ప్రశాంత్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఉండూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన సదస్సు బేటి బచావో- బేటీ పడావో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ హెడ్మాస్టర్ ఎం.కూర్మారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారావు బాల్య వివాహాల నిర్మూలన, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం-1994 అంశాలపై 8, 9, 10 వ తరగతి బాలికలకు వివరించారు. బాలికల ఆరోగ్యం, పోషణ, బాల్య వివాహాల నివారణ, బాల్యంలో అబార్షన్లు, బాలికల చదువు, అభివద్ధి, సామాజిక భద్రత, రక్షణ, మొదలయిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు నాగ స్వాతి, శ్రీనివాస్, ఎఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో రోడ్లు లేక ఇక్కట్లు

అధికారులకు ఫిర్యాదు

కాలనీలో నిలిచిన వర్షంనీరు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉందని దీంతో కాలనీలో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారని జగన్నాయ కులపాలెం గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురం మండలంలోని జగన్ నాయకులు పాలెం గ్రామంలోని జగనన్న కాలనీలో ఇంటర్నల్ రోడ్డులు వేయకపోవడం వలన ఇటీవల కురిసిన వర్షాలకు, రోడ్లు చెరువులను దీంతో పాటుగా గోతులు ఏర్పడడంతో కొత్తగా ఇల్లు నిర్మించుకుంటున్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై హౌసింగ్ ఎఇకి చాలాసార్లు ఫోన్లో ఫిర్యాదు చేశామని అయినా స్పందించడం లేదని పోతాబత్తుల విజయకుమార్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశామని ఆయన వివరించారు.

డిగ్రీ కళాశాలను ఆలమూరులోనే కొనసాగించాలి

ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి-ఆలమూరు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థుల సంఖ్య తక్కువ అనే నెపంతో అమలాపురం తరలించనున్నారన్న వార్తల నేపథ్యంపై టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు స్పందించి మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కళాశాల తరలింపు చేయవద్దన్నారు. స్థానిక విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఆలమూరులోనే కొనసాగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఈ కళాశాలలో అధ్యాపకులను బదిలీ చేస్తే అప్పటి కమిషనర్ ఉదయలక్ష్మితో చర్చించి ఆ అధ్యాపకులను ఇక్కడే కొనసాగించటంతో పాటుగా మరికొన్ని పోస్టులు భర్తీ చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిలబెట్టుకునేందుకు, కళాశాలను అభివద్ధి చేసుకునేందుకు స్థానిక ఎంఎల్ఎ, ఆలమూరు మండల పెద్దలు కలిసి రావాలన్నారు. ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆలమూరులోనే ఉంచేలా చర్యలు తీసుకునేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

ముమ్మరంగా వరి నాట్లు

వరినాట్లు వేస్తున్న బెంగాలీ కూలీలు

ప్రజాశక్తి-మండపేట

తొలకరి సాగులో భాగంగా మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వరి పొలాల్లో రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటికే కాలువలోకి సాగునీరు విడుదల చేయడం,వ ర్షాలు విరివిరిగా కురుస్తున్న నేపథ్యంలో ఉడుపులు ప్రారంభించారు. 6865 హెక్టార్లలో వరి సాగు జరుగుతోందని విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రం, సొసైటీలలో అందుబాటులో వున్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. సుమారు నెల రోజుల క్రితమే ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ పనుల్లో భాగంగా సాగునీరు విడుదల చేసినప్పటికీ స్థానిక గొల్లపుంత తదితర ప్రాంతాల వ్యవసాయ భూములకు నేటికీ సాగును అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

In the Court of the Hon'ble V Addl. Junior Civil Judge, Kakinada
O.S. No. 1204/2022
Between:
1. Sala Sunil & 2 Others ...Plaintiffs
AND
1. Sala Manoj Ganesh & Another ...Defendants
To
Defendants:
1) Sala Manoj Genesh, S/o. late Ganesh, aged 32 yrs, Executive-Corporate Relations, C/o. Apollo Hospitals, Main Road, Kakinada-1.
2) Medisetti Babji, S/o. Not known to the Plaintiffs, aged about 35 yrs, Business, R/o. D.No. 2-246, Main Road, Sunkarapalem, Pin: 533464.
Please take notice that the above suit filed by Plaintiff against you stands posted to 01-08-2023 for your appearance in person or through your counsel at 10.30 a.m. before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.
"By Order of the Hon'ble Court"
S.MURTUJA, Advocate
Kakinada, Cell: 9652538888

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.240/2017
Between:
Visakhapatnam Metropolitan Region Development Authority, Rep. by its Estate Officer (Formerly VUDA), Visakhapatnam ...Plaintiff
And:
Sada Sivuni Venkatesh & others ...Defendants
SUMMONS
To,
D-1: Sada Sivuni Venkatesh, S/o. Late Srinivas, R/at D.No. 82-102, Pamaru Village & Mandal, East Godavari District.
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for cancellation of the sale deeds in favour of you dt. 03-06-2011on that the Hon'ble Court ordered notice to you by way of paper publication and the matter stands posted to 27-07-2023 for your appearance on that day at 10:30 A.M you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte as per law.
JANNELA SRINIVASA RAO, Advocate
Visakhapatnam.
Cell: 9848561176.

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 15/2019, O.S. 50/2018
Between:
శ్రీ బాలం వెంకటేశ్వరరావు ...DHr
AND
శ్రీ బండి ఆదినారాయణ, S/o. సోమన్న, హిందూ, వయస్సు 65 సంllలు, కూలి, సాll బందపురం, దేవరపల్లి మండలం, KJCJC.
శ్రీ బండి సోమరాజు, S/o. ఆదినారాయణ, 39 సంllలు, హిందూ, కూలి, సాll బందపురం, దేవరపల్లి మండలం, KJCJC. ...JDrs
యీ నెంబరు డిక్రీ బాకీ వసూలుగాను దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 19-7-2023వ తేదీ ఉదయం 10.30 నిllలకు శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగును. కావలసిన వారు పాడుకొనవచ్చును.
షెడ్యూలు
పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, దేవరపల్లి మండలం, బందపురం Ac. 0-05 సెంట్లు స్థలమున్నూ, అందులోని బంగాళా పెంకుటిల్లునకు హద్దులు.
తూర్పు: సిమెంటు రోడ్డు. దక్షిణం: ఎం.ఆంజనేయులు యిల్లు. పడమర: సుంకర సత్యనారాయణ స్థలము. ఉత్తరం: బండి పద్దరాజు యిల్లు.
యీ హద్దుల మధ్య Ac. 0-05 సెంట్లు స్థలమున్నూ, అందులోని బంగాళా పెంకుటిల్లు, తలుపులు, కిటికీలు మరియు ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ మరియు కనెక్షన్‌తో సహా.
DHr Value: Rs. 1,50,000/-
Amina Value: Rs. 2,50,000/-
JDr Value ఏమియున్నూ యిచ్చియుండలేదు.
గర్రే శ్రీనివాసరావు
కొవ్వూరు 01-07-2023
న్యాయవాది, కొవ్వూరు, తూllగోllజిల్లా
సెల్:9912211555

SUIT SUMMON
(Order V, Rule 4, 5 C.P.C)
IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE (SPECIAL MOBILE-COURT) AT SRIKAKULAM.
O.S. 124/ 2017.
Between :
Koka Bala Kanaka and Others --Plaintiffs.
And :
Koka Savitramma and Others --Defendants.
To,
2nd Defendant :
Nayani Satya Surya Rama Laxmi, W/o. of Koteswara Rao, Kakinada , East Godavari Dist.
3rd defendant:
Motupalli Durga Venkata Laxmi, W/o. Naga Venkata Koteswara Rao, Berahampur, Odessa State.
పైనంబర్ దావా లో వాదులు eviction relief కొరకు ప్రతివాదులు అయిన మీ పై దావా దాఖలు చేసివున్నారు.సదరు దావాలో 2 మరియు 3 ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం తే. 16-08-2023 దీ కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా నాడు పగలు 10-30 నిllలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మా నించడ మగునని యిందు మూలంగా తెలియడమైనది.
SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
Advocates for the Plaintiffs, Srikakulam.